# కొత్తపేటలో ప్రభుత్వ భూమి కబ్జా

గతంలో రెవెన్యూ అధికారుల పరిశీలన.
523 లో సాగు చేసిన ప్రభుత్వ భూమి

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ జగదేవపూర్ మండలం కొత్తపేట గ్రామ శివారులో 523 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి కబ్జా కి గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోమవారం గ్రామంలోని ప్రభుత్వ భూమి వద్దకు పలువురు గ్రామస్తులు వెళ్లారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో రెవెన్యూ అధికారుల దృష్టికి అక్రమార్కుల ఆగడాలపై నివేదిక ఇచ్చామని తెలిపారు. రెవెన్యూ అధికారులు వచ్చి భూ పరిశీలన అనంతరం బౌండరీస్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా సంబంధిత ప్రభుత్వ సర్వే ద్వారా నోటీసులు ఇచ్చి సర్వే చేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారుల ఆదేశాలను వేరే గ్రామానికి సంబంధించిన వ్యక్తులు తుంగలో తొక్కి భూమి సాగు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దారును వివరణ కోరగా ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు తప్పవు..తహశీల్దార్ నిర్మల మండలంలోని ప్రభుత్వ ఆస్తిని ఎవరు కబ్జా చేసిన చర్యలు తప్పవు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన 523 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆరోపించారు. వారి



ఆరోపణల పై స్పందించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని మోకాపైకి వెళ్లి కబ్జా కి గురి అయిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సర్వేయర్ తో నోటీసులు ఇప్పించి బౌండరీస్ ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే నిర్వహించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటాం.

# విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు

ఆకెనపల్లి సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ ధర్నా
నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని వినతి

అగ్ని ధార న్యూస్ ,(అంతర్గాం):

వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి విద్యుత్ ఉపకేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్ నాయకత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగమే వెన్నెముక అయినప్పటికీ రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తరచూ విద్యుత్ అంతరాయాల కారణంగా రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్దే గడుపుతూ పంటలను కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్ మాట్లాడుతూ, సాగునీటి కోసం పూర్తిగా విద్యుత్‌పై ఆధారపడుతున్న రైతులకు సమయానికి విద్యుత్ అందక పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు భారతీయ జనతా పార్టీ వారి తరఫున నిరంతరం పోరాటం




కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

అనంతరం ఆకెనపల్లి విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) శంకరయ్య, అంతర్గాం తహసీల్దార్ పడాల ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయానికి అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, రైతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, అంతర్గాం మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్, జక్కన బాలు, గోల్లూరి పురుషోత్తం, ధర్మాజీ శ్రీనివాస్, మీడివెల్లి అంజి, గుర్రాల మహేష్, తీగుట్ల నవీన్, దుంపేటి రాజు, గద్దల మహేష్, కారుకూరి భరత్, తోటపల్లి శ్రీకాంత్, పైడిపల్లి విజయ్ గౌడ్, మాడ ప్రభాకర్, పరకాల మురళి, కొట్టే ప్రవీణ్, సంతోష్, జక్కుల పద్మ--ప్రవీణ్, అందె రాజ్‌కుమార్ చారి, బుంగ మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు ఎనిమిదేళ్లుగా కూలీ పెంపు లేదు

శ్రమ దోపిడీకి పాల్పడుతున్న హోల్‌సేల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి
జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఏఐటీయూసీ

అగ్నిధార న్యూస్,( రామగుండం):

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలకు ఎనిమిదేళ్లుగా కూలీ రేట్లు పెంచకుండా శ్రమ దోపిడీ కొనసాగుతోందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు మడ్డి ఎల్లా గౌడ్ ఆరోపించారు. కూలీ రేట్ల పెంపును హోల్‌సేల్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు దుండె మల్లేశం అడ్డుకుంటున్నారని విమర్శించారు. సోమవారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2019 నుంచి ఇప్పటి వరకు హమాలీల కూలీ రేట్లలో ఎలాంటి పెంపు జరగలేదని తెలిపారు. ప్రతి రెండేళ్లకోసారి కూలీ రేట్లను సవరించాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 2019 జూన్ 19 తర్వాత దానిని పునరుద్ధరించలేదని పేర్కొన్నారు.నాలుగు దశాబ్దాలుగా మార్కెట్‌లో పనిచేస్తున్న సుమారు 60 హమాలీ కుటుంబాలు కూలీ రేట్లు పెరగక ప్రతి నెల సుమారు రూ.9 లక్షల మేర ఆదాయ నష్టాన్ని చవిచూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ పెంపు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.హోల్‌సేల్ వ్యాపారులు ట్రేడర్




లైసెన్సులు లేకుండానే వ్యాపారం నిర్వహిస్తూ, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా రైతులు తీసుకొచ్చే కూరగాయలపై 10 శాతం కమీషన్ వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై కరీంనగర్ ఉప కార్మిక కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని హోల్‌సేల్ వ్యాపారులతో చర్చలు జరిపించి హమాలీలకు కొత్త కూలీ రేట్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు ఎం.ఎ. గౌస్, అటికేటి రాజు, బూడిద మల్లేష్, గన్నెర్ల చంద్రయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ

**మెట్ పల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనను అందించి విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఈఒఔ) కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని సోమవారం మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ప్రారంభించారు.రాఘవపేట్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మండలంలోని 59 మంది ప్రాథమిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2022 నుంచి అమలు చేస్తున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం ద్వారా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను నిర్దేశిత స్థాయికి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.ఈ శిక్షణలో నూతన బోధనా పద్ధతులు, కార్యాచరణ ఆధారిత అభ్యాసం, విద్యార్థుల అభ్యసన స్థాయుల అంచనా, బోధన-అభ్యసన సామగ్రి వినియోగం, సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ



అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మల్లాపూర్ మండలంలో ఈ శిక్షణను రెండు విడతలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా కంఠ మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి చేయూత



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మాడుగుల మండలం అవురు పల్లి నల్లవారి పల్లి గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్నటు వంటి శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి,స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు గౌడ సంఘం సభ్యులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి 500 సిమెంట్ బస్తాలు హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా 200 సిమెంటు బస్తాలు ఇవ్వడం జరిగింది. రెండు గ్రామాల గౌడ కులస్తులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కంఠమహేశ్వర స్వామి గుడి చైర్మన్ బాలమోని రవికుమార్ గౌడ్ , కేశమోని శ్రీనివాస్ గౌడ్ , బాలమోని మల్లేష్ గౌడ్ , గౌని నరసింహ గౌడ్, మారుపాకుల వెంకటనారాయణ గౌడ్, బాలమోని వెంకటయ్య గౌడ్ , గౌని నిరంజన్ గౌడ్, బాలమోని వెంకటయ్య గౌడ్, బాలమోని కృష్ణయ్య గౌడ్, సురిగి వీరయ్య గౌడ్ పాల్గొన్నారు

## గజ్వేల్ లో ఎస్ ఐ ఆర్ పై నర్సారెడ్డి సమీక్ష సమావేశం



అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ పట్టణంలో ఈరోజు ఫంక్షన్ హాల్ లో తూముకుంట నర్సారెడ్డి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తుశీకుంట ఆంక్ష రెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్వంటేరు నరేందర్ రెడ్డి ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.గజ్వేల్ లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నియోజవర్గం బి ల ఏ సూపర్వైజర్లతో ఎస్ ఐ ఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో అర్హులైన ఓటు ఒక్కటి పోవద్దు అన ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ప్రతి నాయకుడు వర్క్ చేయాలని తెలిపారు.

## వర్షాలు కురవాలని 'కప్పతల్లి ఆట



అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:

వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సంతోషంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో సోమవారం గ్రామస్థులు సంప్రదాయ పద్ధతిలో కప్ప కావడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వార్డులో కప్ప కావడిని ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామస్థులు నీళ్లు పోస్తూ వర్ష దేవుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి రైతులకు సాగునీటి కొరత లేకుండా మంచి దిగుబడులు రావాలని కోరుకున్నారు. గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, వార్డు సభ్యుడు మాధవులు, శావుకు అంజిలయ్య, ఆర్టీసీ రవి, వడ్ల చారి, మాజీ డిప్యూటీ సర్పంచ్ పావని వెంకట్, బెస్త చెన్నయ్య, షావుకు శ్రీనివాస్, జై నవీన్ కుమార్, బోయ పెంటయ్య, ఆర్మీ అంజి, మున్నూరు శ్రీను, ఎం. గోపాల్, కే.బుడ్డయ్య, ఆటో అంజి, బాలయ్య, రాజు, ఈ. నవీన్ కుమార్, సి.నర్సింలు, బాలకృష్ణ, ఉషన్, శివతో పాటు గ్రామ యువకులు, మహిళలు, రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మార్కుక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ నర్సింలు

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా



గజ్వేల్ మార్కుక్ మండలంలో వార్షిక తనిఖీల్లో భాగంగా కె . నర్సింలు, ఏసీపీ గజ్వేల్ వార్షిక తనిఖీ నిమిత్తం మర్కూక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ మొత్తం పరిశీలించి, స్టేషన్‌లోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, రికార్డులు, కేసు ప్రాపర్టీ, స్టేషన్ ఆవరణలో ఉన్న కేసు సంబంధిత వాహనాలను పరిశీలించారు.అదేవిధంగా, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవప్రదంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మర్కూక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, సీసీటీఎన్ఎస్ సీసీటీన్స్ తదితర విభాగాల పనితీరును సమీక్షించి, సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు.అలాగే, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ఆర్థిక నేరాలు, దొంగతనాలు ఇతర నేరాల దర్యాప్తు విషయంలో మర్కూక్ ఎస్ఐ ఎస్ ఎస్ కె యూనస్ అహ్మద్ అలీ పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసి, దర్యాప్తును నిష్పాక్షికంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీలో గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

